క్లుప్తంగా

బార్లు, మద్యం దుకాణాల్లో తనిఖీలు



కావలి: పట్టణంలోని బార్లు, మద్యం దుకాణాలను డీపీఅండ్‌ఈఓ నెల్లూరు నాగమల్లేశ్వర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రేఖ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం అమ్మకాలు, నిల్వలను పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు సాగించినా, గతేడాది అమ్మకాలకు మించి విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి మేరకు 11న సాయంత్రం నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు బార్లు, మద్యం షాపులు మూసివేయాలని సూచించారు.

చంద్రబాబు హామీలు బూటకం



సీతారామపురం: చంద్రబాబు మేనిఫెస్టోలోని హామీలన్నీ బూటకమని, దానిని నమ్మి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోవడం ఖాయమని సీతారామపురం మాజీ ఎంపీపీ కల్లూరి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగనాయుడుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన పేద, మధ్యతరగతి ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారన్నారు. ఎన్ని జెండాలు జత కట్టినా జగనన్నను మరోమారు సీఎంగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో వ్యవసాయ, పొదుపు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని నెరవేర్చకుండా మోసం చేశారని గుర్తుచేశారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి 99 శాతం మేర హామీలను అమలు చేసిన జగనన్నకే ప్రజల సంపూర్ణ మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గాజులపల్లి వేణుగోపాల్‌రెడ్డి, పొట్టి రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ అబ్రహాం, వంకెల సుధాకర్ రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, పాణెం చంద్రమౌళి, వెంకటసుబ్బారెడ్డి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

గళ్ల పరీక్షలు తప్పనిసరి



వరికుంటపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతున్న వారిని గుర్తించి గళ్ల పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి పరీక్షలు చేయించాలని మండల వైద్యాధికారి కరిష్మా ఆశావర్కర్లకు సూచించారు. మంగళవారం ఆమె పీహెచ్‌సీలో ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 100 మందికి గళ్ల పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవి దష్ట్యా వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీహెచ్‌ఓ రాజశేఖర్‌రాజు, పీహెచ్‌ఎన్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి నివాళి



దుత్తలూరు: మండలంలోని నందిపాడుకు చెందిన మండ్ల నాగమ్మ గుండెపోటుతో మంగళవారం మృతి చెందింది. ఆమె భౌతికకాయాన్ని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు, నాయకులు ఉండేల దశరథరామిరెడ్డి, నల్లబోతుల అశోక్, తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

ఆత్మకూరు: పట్టణంలోని ఏఎస్సార్ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరం నుంచి నూతన కోర్సులను ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి మంగళవారం తెలిపారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బీసీఏ, బీసీఏ (డీఎస్) కోర్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుట్టినగడ్డనే విస్మరించిన కావ్య

బీకేఅగ్రహారం నుంచి ప్రజా ప్రతినిధిగా ఎదిగిన కృష్ణారెడ్డి

- అక్రమ మైనింగ్‌తో కోట్లకు పడగలు
- ఏనాడు సొంతూరికి చిన్నఉపకారం చేయని వైనం
- ఎంపీపీ పదవి వెలగబెట్టినా చేసిందీ శూన్యమేనంటున్న గ్రామస్తులు
- ఇప్పుడు కావలిని అభివృద్ధి చేస్తానని బీరాలు పలకడంపై విమర్శలు



బీకేఅగ్రహారం గ్రామం వ్యూ

కావలి: టీడీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డి స్వగ్రామం ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారం. అక్కడి నుంచి ప్రజాప్రతినిధిగా ఎదిగి కోట్లకు పడగలు ఎత్తిన ఆయన తన స్వగ్రామానికే చేసింది ఏమీలేదని గ్రామస్తులు చెబుతున్నారు. అటువంటి వ్యక్తి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీరాలు పలుకుతుండడంపై గ్రామస్తుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు గాజులు చేయిస్తానన్నాడనే అన్న సామెత కావ్యకు అచ్చంగా సరిపోతుందంటున్నారు. కావలిని కనకపట్టణంగా మారుస్తానని, ఊరూర డీజేలు, రికార్డింగ్ డ్యాన్స్‌లు పెట్టిస్తానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొడుతున్న కావ్య గురించి సొంత గ్రామస్తులు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే కళ్లు బైర్లు కమ్మే వాస్తవాలను బయటపెట్టారు. బ్రాహ్మణక్రాక అగ్రహారంలో పుట్టి పెరిగిన కావ్య తొలుత ఎంపీటీసీగా గెలిచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తరువాత ఎంపీటీసీలను కిడ్నాప్ చేయడం ద్వారా జలదంకి మండల ఎంపీపీ పదవిని సొంతం చేసుకున్నాడు. ఈ పదవిని అడ్డం పెట్టుకుని జలదంకి మండలం అన్నవరంలోని క్వారీలను కొల్లగొట్టాడు. సుమారు 150 ఎకరాల్లో 200 అడుగుల లోతు మేర మైనింగ్ చేపట్టి రూ.400 కోట్ల మేర ప్రభుత్వ సంపదను దోచేశాడు. అక్రమ తవ్వకాలను ప్రశ్నించిన స్థానిక ఎస్సీలపై దౌర్జన్యాలు, దారుణాలకు పాల్పడ్డాడు. మరోవైపు తన సొంత గ్రామాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. గ్రామానికి వెళ్లే రోడ్డు సరిగా లేకపోయినా పట్టించుకోలేదు. విద్యుత్, తాగునీటి సమస్యలతో గ్రామస్తులు అల్లాడినా కన్నెత్తి చూడలేదు. సొంతూరికి ఏనాడు చిన్న ఉపకారం చేసిన పాపాన పోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఎప్పుడైనా గ్రామంలోని సమస్యలపై మాట్లాడాలని ప్రయత్నించినా కసురుకునేవాడని వారు పేర్కొన్నారు. కనీసం పిల్లలు చదువుకునే బడి బాగా లేకపోతే దానికి పైసా ఇవ్వడానికి కూడా ఆయనకు మనసు రాలేదని చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాతే గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, తదితర నిర్మాణాలతో ఊరు ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని చెప్పారు. కన్నతల్లి వంటి సొంత గ్రామానికే పైసా సాయం చేయని వ్యక్తి కావలిని అభివృద్ధి చేస్తానని వాగ్దానాలు చేస్తే ఎలా నమ్మాలి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కావ్య మాయ మాటలు నమ్మితే కావలి నియోజకవర్గ ప్రజలు నిలువునా మునిగిపోతారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

తట్టమట్టి కూడా పోయలేదు



మా ఊరిలో పుట్టిపెరిగిన కృష్ణారెడ్డికి సొంతూరిపై మమకారం లేదు. రోడ్డు బాగా లేకపోయినా ఏనాడు క్వారీలోని నుంచి తట్టమట్టి కూడా తీసుకొచ్చి పోయలేదు. గ్రామానికి ఉపయోగపడే ఒక్కపని కూడా చేయలేదు.

–రమణయ్య, ఆటో డ్రైవర్

మా ఊరికి ఏమీ చేయలేదు



మాఊరికి కావ్య కృష్ణారెడ్డి ఏమీ చేయలేదు. కోట్లాది రూపాయలు సంపాదించిన సొంతూరికి ఏ నాడు చిన్నఉపకారం కూడా చేయలేదు. జలదంకి ఎంపీపీగా పనిచేసినా ఊరికి ఏమీ చేయలేదు.

–నరసయ్య, బీకేఅగ్రహారం

కావలి అభివృద్ధికి రామిరెడ్డిని ఆశీర్వదించండి



ఎమ్మెల్యే రామిరెడ్డి కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న మత్స్యకారులు

- ఇస్కపల్లిపాళెంలో కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం

అల్లూరు: వైఎస్సార్‌సీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యులు మంగళవారం విస్తృత ప్రచారం చేపట్టారు. మత్స్యకార గ్రామమైన ఇస్కపల్లిపాళెంలో ఎమ్మెల్యే రామిరెడ్డి తనయుడు బాలసాకేత్‌రెడ్డి, కోడలు మహిమరెడ్డి, కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు అఖిలేష్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే రామిరెడ్డి సారథ్యంలో కావలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. కావలి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. తొలుత రామిరెడ్డి కుటుంబ సభ్యులకు మత్స్యకారులు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక నాయకులు కొండూరు శ్రీను, కొండూరు వాసు, మత్స్యకార కాపులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయ సంకల్పయాత్ర

జలదంకి: మండలంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి బుధవారం విజయసంకల్పయాత్ర నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాలవెల్లి మాలకొండారెడ్డి మంగళవారం తెలిపారు. గోపన్నపాళెం, అన్నవరం, కేశవరం, జలదంకి, కమ్మవారిపాళెం, బ్రాహ్మణక్రాక పంచాయతీల్లో యాత్ర సాగుతుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): భారత స్వాతంత్ర్య పోరాట విప్లవజ్యోతి, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని జిల్లా సహకారశాఖ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. జిల్లా సహకార శాఖాధికారి గురప్ప అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో డీసీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 30 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: మండలంలోని క్రాకుటూరుకు చెందిన 30 గిరిజన కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ దేవిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మూడోరోజు 530 పోస్టల్ బ్యాలెట్లు



ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులుతీరిన ఉద్యోగులు

ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో మూడోరోజు మంగళవారం 530 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి 2336 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఇప్పటి వరకు 2,207 మంది ఉద్యోగులు తమ ఓటుహక్కు ఉపయోగించుకున్నారు. మిగిలిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బుధవారం ఒక్కరోజే అవకాశం ఉంది. మిగిలిన వారు ఆర్డరు కాపీలతో నేరుగా ఉదయగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని ఆర్వో రాజారమేష్ తెలిపారు.

ఉద్దండుల గిరి..ఉదయగిరి



ఉదయగిరి పట్టణ వ్యూ

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గానికి ప్రాచీన చరిత్రలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఉదయగిరిని కేంద్రంగా చేసుకుని గజపతులు, విజయనగర రాజులు, మహ్మదీయులు, బ్రిటీష్ వారు పాలించారు. విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకష్ణదేవరాయులు ఉదయగిరి కేంద్రంగా 18 ఏళ్ల పాటు పాలన సాగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1952లో ఉదయగిరి నియోజకవర్గం ఏర్పాటైంది. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన నేతలకు ఉదయగిరి రాజకీయ జన్మనిచ్చింది

నియోజకవర్గ ఆవిర్భావం ఇలా

1952లో మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ కింద ఉదయగిరి నియోజకవర్గం ఏర్పాటైంది. అప్పుడు ద్విసభ నియోజకవర్గంగా ఉండేది. ఉదయగిరితో పాటు నందిపాడు నియోజకవర్గాలు ఉన్నాయి. 1955 ఎన్నికల నాటికి ఉదయగిరి పూర్తిస్థాయి నియోజకవర్గంగా మారింది.

రాజకీయ నేపథ్యం

ఉదయగిరి నియోజకవర్గంలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర మేకపాటి కుటుంబానికి ఉంది. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉదయగిరి నియోజకవర్గం నుంచే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆయన జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పారు. ఉదయగిరి ప్రజలతో మేకపాటి కుటుంబానికి రాజకీయ బంధం కొనసాగుతోంది. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఆయన సోదరుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.

ఉదయగిరి నియోజకవర్గ సమాచారం

విస్తీర్ణం - 2,68,3045 హెక్టార్లు
జనాభా- 3,22,850
ఓటర్లు - 2,40,617

వైఎస్సార్‌సీపీకి అడ్డా

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి మేకపాటి కుటుంబం ఆ పార్టీకి అండగా ఉంటోంది. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కూడా ఆ పార్టీకి బలమైన కేడర్ ఉంది. వైఎస్సార్ మరణంతో మేకపాటి కుటుంబం కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్‌సీపీ పక్షాన నిలబడింది. అప్పటి నుంచి జరిగిన ఎన్నికల్లో 2012 ఉపఎన్నికల్లో చంద్రశేఖర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. 2014లో స్వల్ప ఓట్ల తేడాతో చంద్రశేఖర్‌రెడ్డి పరాజయం పొందారు. ఆ తరువాత 2019 ఎన్నికల్లో 35 వేలకుపైగా ఓట్ల మెజార్టీ సాధించి రికార్డు నెలకొల్పారు. టీడీపీ ఆవిర్భావం నుంచి తొమ్మిది సార్లు శాసనసభ ఎన్నికలు జరగగా కేవలం రెండు సార్లు మాత్రమే టీడీపీ గెలిచింది. మిగిలిన అన్ని సార్లు కూడా కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే విజయం సాధించారు. దీన్ని బట్టి చూస్తే నియోజకవర్గంపై వైఎస్సార్‌సీపీకి ఎంత పట్టుందో అర్థమవుతుంది. ఉదయగిరిలో వివిధ దఫాలుగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేల వివరాలు:

సంవత్సరం	ఎమ్మెల్యే	ప్రత్యర్థి
1952 ద్విసభ్య	కోవి చెంచురామయ్య(కేఎంపీపీ) ఖాసిం మజ్దూర్ (ప్రజాపార్టీ)	బెజవాడ గోపాల్‌రెడ్డి (కాంగ్రెస్) మద్దూరు చిన్నారెడ్డి (సోషలిస్ట్ పార్టీ)
1955	షేక్ మౌలాసాహెబ్(కాంగ్రెస్)	కోటపాటి గురుస్వామిరెడ్డి(సీపీఐ)
1962	పులి వెంకటరెడ్డి (కాంగ్రెస్)	ఎస్ పాపిరెడ్డి (సీపీఐ)
1967	ధనేంకుల నరసింహం(ఇండిపెండెంట్)	కోవి రామయ్య (కాంగ్రెస్)
1972	పొన్నెబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్)	మాదాల తిమ్మయ్య (ఇండిపెండెంట్)
1978	ఎం వెంకయ్యనాయుడు(జనతాపార్టీ)	మాదాల జానకిరాం(ఇందిరా కాంగ్రెస్)
1983	ఎం వెంకయ్యనాయుడు (బీజేపీ)	మేకపాటి రాజమోహన్‌రెడ్డి (ఇండియన్ కాంగ్రెస్)
1985	మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్	కంభం విజయరామిరెడ్డి (ఇండిపెండెంట్)
1989	మాదాల జానకిరాం (కాంగ్రెస్)	కంభం విజయరామిరెడ్డి (టీడీపీ)
1994	కంభం విజయరామిరెడ్డి (ఇండిపెండెంట్)	మాదాల జానకిరాం (కాంగ్రెస్)
1999	కంభం విజయరామిరెడ్డి (టీడీపీ)	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్)
2004	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి(కాంగ్రెస్)	కంభం విజయరామిరెడ్డి (టీడీపీ)
2009	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్)	కంభం విజయరామిరెడ్డి (టీడీపీ)
2012 ఉప ఎన్నికలు	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (వైఎస్సార్‌సీపీ)	బొల్లినేని వెంకటరామారావు (టీడీపీ)
2014	బొల్లినేని వెంకటరామారావు (టీడీపీ)	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (వైఎస్సార్‌సీపీ)
2019	మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి	బొల్లినేని రామారావు

అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా



వరికుంటపాడులో ప్రచారం చేస్తున్న మేకపాటి నిహారికరెడ్డి



ఉదయగిరిలో..



కొండాపురంలో..

ఉదయగిరి: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి మద్దతుగా ఉదయగిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. దుత్తలూరులో నమూనా ఈవీఎంను చూపుతూ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. వింజమూరు మండలం బత్తినవారిపల్లిలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.

మా మామయ్యను గెలిపించండి

వరికుంటపాడు: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా కోడలు మేకపాటి నిహారికరెడ్డి వరికుంటపాడులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఉదయగిరి అభివృద్ధికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, మండల కోఆప్షన్ సభ్యు లు షేక్ జిలానీ బాషా, సర్పంచ్ కొండేపోగు దిలీప్‌కుమార్, జక్కం శ్రీనివాసులురెడ్డి, రాయవరపు మధుసూదన్‌రావు, వెంకటసుబ్బారెడ్డి, బొల్లా మురళి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జునయాదవ్, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, పోలుబోయిన హజరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మేకపాటిని గెలిపించండి

కొండాపురం: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి మద్దతుగా కొమ్మి పంచాయతీ పరిధిలోని రామానుజపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎం ప్యాడ్‌లో వైఎస్సార్‌సీపీ గుర్తును చూపి ఓట్లు అభ్యర్థించారు. నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, ఎరజాల మాల్యాద్రి, వైస్‌సర్పంచ్ ఏడుకొండలు, మద్దెల శ్రీనివాసులు, బంకా ఆదాం, మాలకొండయ్య, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సర్వతోముఖాభివృద్ధి

సీతారామపురం: బడుగు, బలహీనవర్గాల సర్వతోముఖాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. సంజీవరెడ్డినగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాయని తెలిపారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి వెంకటనారాయణ, బసినేనిపల్లి సర్పంచ్ పల్లె విజయమ్మ, సచివాలయ కన్వీనర్లు చింతంరెడ్డి వెంకటేశ్వర్లు, బసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముటుకుంద వెంకటరెడ్డి, కప్పా శ్రీనివాసరాజు, నాగేంద్ర, వెంకటాద్రి, లోకేష్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



వింజమూరు: వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లిం యువకులు



దుత్తలూరు: తురకపల్లిలో..



సీతారామపురం: సంజీవరెడ్డినగర్‌లో..

క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆత్మకూరు : పట్టణ పరిధిలో ఇటీవల ఎద్దన పూడి శ్రీధర్‌మూర్తి, పరిటాల సుశీలమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆయా కుటుంబాలకు శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంచి పరమేశ్వరరెడ్డి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఆ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కేవీ శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఆత్మకూరు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉత్సాహంగా జరిగినట్లు ఆర్వో, ఆర్డీఓ కె.మధులత మంగళవారం తెలిపారు. మూడో రోజు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 406 ఓట్లు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 124 ఓట్లు పోలైనట్లు తెలియజేశారు. కాగా మూడు రోజులు కలిపి మొత్తం 2,220 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు.

జేవీవీ మేనిఫెస్టో ఆవిష్కరణ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో మంగళవారం జనవిజ్ఞానవేదిక వారు పీపుల్స్ మ్యానిఫెస్టో బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు డాక్టర్ శ్రీనూనాయక్, విద్యాచరణ్, మోహన్‌రెడ్డి, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలి



ప్రజలకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం : గడిచిన ఐదేళ్ల కాలంలో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతో అండగా నిలవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. మండలంలోని తరుణవాయి, జెండాదిబ్బ, అరవపాళెం, మక్తాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలని దీవించారు. తొలుత తరుణవాయి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తుంగా ఇందూదర్‌రెడ్డి, సర్పంచ్ శోభ బాలానాయుడు ఘనంగా స్వాగతం పలికారు. జెండాదిబ్బ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు నాయకులు శంకరయ్య, బాబు, నరేష్, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, మన్సూర్ అపూర్వ స్వాగతం పలికారు. మక్తాపురంలో ఎమ్మెల్యేకు సర్పంచ్ పూనేటి అనూష, ఫణికుమార్‌రెడ్డి స్వాగతం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీని ఆదరించి గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపిస్తే ఆత్మకూరు నియోజకవర్గ రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న అదనపు డీఎంహెచ్‌ఓ

కొడవలూరు : ఎండల నేపథ్యంలో గర్భిణులు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి సూచించారు. కొడవలూరు పీహెచ్‌సీలో మంగళవారం జరిగిన ఆశా వర్కర్‌ల సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. గర్భిణులు ఎండల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించడంతో పాటు ఓఆర్‌ఎస్ ప్యాకెట్‌లను అందజేయాలని చెప్పారు. అదేవిధంగా రక్తశాతాన్ని పరిశీలించి రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో వైద్యాధికారులు ఎం.రామకృష్ణ, జి.బాలచంద్రబాబు, సీహెచ్‌ఓ సోమశేఖర్, హెచ్‌వీ సుజాత, హెచ్‌ఏ షఫీ ఉద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ రాంబాబు

మనుబోలు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సీఐ రాంబాబు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామమైన వీరంపల్లిలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని సీఐ నిర్వహించారు. అక్కడి పరిస్థితులపై స్థానికులతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా బయటి వ్యక్తులు, అనుమానితులు ఎవరైనా తారసపడితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో స్థానికులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్ ఉన్నారు.

ఘన నివాళి



ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అల్లూరి సీతారామరాజు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను ఆశ్రమ కో-కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి వివరించారు. తొలుత ఆశ్రమ ఆవరణలోని గాంధీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ కోర్ కమిటీ సభ్యురాలు గంపల మంజుల, మేనేజర్ మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

ఆత్మకూరు : పట్టణంలోని ఏఎస్సార్ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసులురెడ్డి మంగళవారం తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరం నుంచి కళాశాలలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. అదే క్రమంలో బీసీఏ, బీసీఏ (డీఎస్) కోర్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికల పర్వం



మర్రిపాడు : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు : మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, దుద్దుగుంట జయరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

జనసేన నుంచి..



పార్టీలో చేరిన వారితో ప్రభాకర్‌రెడ్డి

సోమశిల : అనంతసాగరం మండల పరిధిలోని సోమశిల గ్రామానికి చెందిన జనసేన నాయకులు మంగళవారం వైఎస్సార్‌సీపీ నేత ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారి నివాసంలో మంగళవారం దాదాపు 20 కుటుంబాలకు చెందిన జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



మడపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రీకీర్తి

చేజర్ల : అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీని ప్రజలు ఆదరించాలని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తి అన్నారు. మండలంలోని మడపల్లి, బోడిపాడు గ్రామాల్లో ఆమె మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి ఆశయాలను విక్రమ్‌రెడ్డి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఆయనకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పూనూరు మాలకొండారెడ్డి, ఎంపీటీసీ భారతి, సర్పంచ్ వెంకటమ్మ, ఉప సర్పంచ్ పూనూరు మాలకొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కిశోర్‌రెడ్డి, పూనూరు రామమనోహర్‌రెడ్డి, తూమాటి వంశీకృష్ణారెడ్డి, బోయిళ్ల మాలకొండారెడ్డి, సుందర రామిరెడ్డి, వెంకటరత్నంనాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా



ఆత్మకూరు ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరు 23వ వార్డులో..



సంగం : ఎన్నికల ప్రచారంలో నేతలు



సోమశిల : ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ

ఆత్మకూరు : అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లకు తెలియజేశారు. మున్సిపల్ పరిధిలోని 1, 7, 23 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, సయ్యద్ నౌషాద్‌బేగం, చెరుకూరు కామాక్షయ్య నాయుడు ఆధ్వర్యంలో నెల్లూరుపాళెం, బీసీ కాలనీ ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ శ్రీనివాసులు నాయుడు, ఏటూరి సుధాకర్‌రెడ్డి, హజరత్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, భాస్కర్‌రెడ్డి, పెంచలయ్య, నాగరాజు, వెంకటకృష్ణారెడ్డి, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమసముద్రం గ్రామంలో..

అనుమసముద్రంపేట : అనుమసముద్రం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ షేక్ షౌకాత్ అలీ, ఉపసర్పంచ్ సిరాజ్‌అలీ, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

విక్రమ్‌రెడ్డిని ఆశీర్వదించండి

సోమశిల : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నేత చేతన్‌రెడ్డి కోరారు. అనంతసాగరం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి కుమారుడు చేతన్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వరరెడ్డి, మహేష్‌రెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, సోమశిల నాయకులు మస్తాన్‌గౌడ్, కాలేషా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

• అనంతసాగరం మండలం వడ్డిపాళెం, కాకురువారిపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట పార్టీ నేత ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సునీత, చిలకా కృష్ణారెడ్డి, సూరా నారసింహారెడ్డి, కాకూరు నారసింహారెడ్డి, రాపూరు సుందరరామిరెడ్డి, సద్దా రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరురూరల్:గొల్లపల్లిలో..

కోలగట్ల, పెరమన గ్రామాల్లో..

సంగం : సంగం మండలం కోలగట్ల, పెరమన గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోడేటి భాగ్యమ్మ, పార్టీ నేతలు సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తోడేటి అశోక్, చిరంజీవి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెజార్టీయే ముఖ్యం

ఆత్మకూరురూరల్ : పడకండ్ల పంచాయతీలో వైఎస్సార్‌సీపీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయాలని ప్రవాస భారతీయుడు గండ్లవేడుకు చెందిన కొల్లి అఖిల్‌నాయుడు అన్నారు. మండలంలోని పడకండ్లలో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వెన్నవాడ, గండ్లవేడు మధ్య బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మంజూరు చేయించారన్నారు. వీటితో పాటు అనేక సమస్యలు ఈ ప్రభుత్వంలో పరిష్కారమయ్యాయని, ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు దాడి శ్రీనివాసులునాయుడు, కొల్లి దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరురూరల్:బండారుపల్లి ఎస్సీకాలనీలో..

సంగంలో..

సంగం : సంగం వడ్డిపాళెంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి సతీమణి విజయమ్మ, కుటుంబసభ్యులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ లక్ష్మీవేణు, పార్టీ నేతలు భాస్కర్, ఓబులేసు, వేణు, అనిల్, రాజేష్, విజయ్‌కుమార్, మనోహర్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి


ఆత్మకూరురూరల్ : సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర అన్నారు. మండలంలోని కరటంపాడు సచివాలయ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రఫీ, శేషయ్య, ఉస్మాన్‌ఖాన్ పాల్గొన్నారు.

బండారుపల్లిలో..

మండలంలోని బండారుపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కోనేపల్లి సుబ్బారెడ్డి, బొమ్మిరెడ్డి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



అనుమసముద్రంపేట : ఏఎస్ గ్రామంలో..



సోమశిల : ఉప్పలపాడు గ్రామంలో..



ఆత్మకూరురూరల్: పడకండ్లలో..



సంగం : వడ్డిపాళెంలో..